# శ్రీ గాడేపల్లి వెంకట శాస్త్రి (1913-1957)

## శతజయంతి పురస్కార వ్యంగ్య-హాస్య కథల పోటీ

**బహుమతుల మొత్తం : రు. 18,000/- :: ఒక్కొక్క కథకు రు. 1,500/- చొప్పున 12 బహుమతులు!**

'మా తాతముత్తాలనాడు అందరం కలిసికట్టుగా ఉండేవాళ్లం. ఇంటిల్లపాదికీ ప్రతిపూటా గాడి పొయ్యి మీద పాతిక మానికల బియ్యం కుతకుతా ఉడకాల్సిందే... ' అవటాని మా తాతముత్తాతలు చెప్పేవారనీ, మా నాన్న చెప్తుండేవాడనీ ఈనాటికీ ఏదో ఒక కుటుంబంలో వినపడడం కద్దు! ఆనాటి ఉమ్మడి కుటుంబాల మనుగడకు ఇదో చక్కటి ఉదాహరణ! ఈ నాటికీ ఉత్తర భారత దేశంలో చాలా పెద్ద కుటుంబాలు అలాగే హాయిగా మనుగడ సాగిస్తున్నాయి. పాతిక నుంచి వంద పైబడిన సభ్యులున్న కుటుంబాలున్నాయనీ మనకు తెలుసు. కానీ తెలుగువారిలో పెద్ద కుటుంబాల మనుగడ కొన్ని దశాబ్దాలుగా విచ్ఛిన్నమౌతూ వస్తున్నదన్నదీ, ఈనాడు అది వామనావతారం ఎత్తిందన్నదీ సర్వవిదితం. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగౌతూ న్యూక్లియస్ కుటుంబాలుగా రూపాంతరం చెందాయి - చెందుతున్నాయి. అందుకే ఈ పోటీకి...

## కథాంశం : మారుతున్న కుటుంబ సంబంధాలు

కథకులకు సూచనలు

- **కథలు ఇచ్చిన కథాంశ పరిధి దాటకూడదు.** నీతులను గానీ, సందేశాలను గానీ, క్లిష్టమైన విషయాలను గానీ చెప్పాలనుకున్నా అవి వ్యంగ్య-హాస్య భరిత చట్రంలో సహజంగా ఇమిడిపోవాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని/పరిశీలనలో లేని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10-12 పేజీలు ఉంటే ఉభయతారకం!
- అను, ఐలీప్, లేఖిని, బరహ, యునికోడ్, విజన్ - చిత్ర, మేఘన, శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చును. ఇ-మెయిల్ ద్వారా కథల సాఫ్ట్ కాపీలు పంపినా హార్డ్ కాపీలు తప్పనిసరిగా పంపాలి.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతచేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా, పోస్టల్ మిస్సింగ్స్‌ను దృష్టిలో ఉంచుకుని, జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది.
- బహుమతులు పొందని కథల్లో కొన్ని సాధారణ ప్రచురణకు స్వీకరించబడతాయి. ఆ వివరాలు 'రచన'లో ప్రచురింపబడతాయి. వాటికి ప్రత్యేకంగా పారితోషికం అంటూ ఉండదు.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టిపేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.
- ఇంతకుముందు కొన్ని సందర్భాలలో కొందరు కథకులు ఫలితాల ప్రకటన తర్వాత తమ కథలను ప్రచురింపవద్దని కోరారు. ఇది సత్సంప్రదాయం కాదు. న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని ఆమోదించ యిచ్చగించని వారు పోటీలలో పాల్గొనకుండా ఉంటే మంచిది! అలాగే ప్రచురణ గురించి ఒత్తిడి తెచ్చే వారి కథల ప్రచురణ జరగకపోయే అవకాశం ఉంది.

**ఈ 'వ్యంగ్య-హాస్య కథల పోటీ'ని స్పాన్సర్ చేస్తున్నది**
**శ్రీ గాడేపల్లి వెంకట శాస్త్రి గారి కుటుంబ సభ్యులు.**

**ముగింపు తేది : సెప్టెంబరు 1, 2013 :: ఫలితాల ప్రకటన : దసరా** (అక్టోబరు, 2013) సంచికలో

రచనలు పంపవలసిన చిరునామా :

'రచన' ఇంటింటి పత్రిక ; 1-9-286/2/P ; విద్యానగర్ ; హైదరాబాద్ - 500 044

సంపుటి : 13
సంచిక : 5
ఆగస్టు : 2013

# రచన ఇంటింటిపత్రిక

249

పేజీలు : 100
వెల : ` 25/-

ముఖచిత్రం : శ్రీకృష్ణ వేణుగానామృతం :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్: 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

ఆహ్లాదకర కథల పోటీలో ...

బహుమతి పొందిన కథ ...

వెన్నెలొచ్చి వాలింది
- ఆర్. దమయంతి 28

అనగనగా ఒక మంచి కథ ...

చలలమయ్య పెళ్లి
- సి.డి.యస్. రాజయ్య 40

డిగ్నిటీ హోమ్స్ (పెద్ద కథ)
- ఎ.జి. కృష్ణమూర్తి 56

వోల్టేజి హోం
- వసుంధర 73

కథాపీఠం కథ ...

గృహిణి
- పాలెపు బుచ్చిరాజు 82

## సీరియల్ రచనలు

బీనాదేవీయం - బీనాదేవి 11
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 80
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 249
నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 39
సాహితీ వైద్యం
- వసుంధర 49

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు

వచ్చే సంచికలో కథకులు

ఎలక్ట్రాన్ : పి.యస్.నారాయణ : పెబ్బిలి హైమవతి తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.



**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




**ఈ** సంచికలోని 'డిగ్నిటీ హోమ్స్' కథలో పరంధామయ్య లేటు వయసులో కొత్త లక్ష్యాలను నిర్దేశంచుకుని పూపొదరిల్లులా అల్లుకున్న కుటుంబానికి కొంత దూరం కాదలచి నలుగురు సంతానానికీ సమానంగా తన స్వీయార్జిత ఆస్తులను పంచుతాడు.

కొడుకులూ, కోడళ్లూ, కూతురూ, అల్లుడూ – అందరూ ఆమోదిస్తారు.

ఓ మంచి కుటుంబ పెద్ద కుటుంబంలోని అందరినీ మంచిమనసుతో, సమభావంతో చూస్తాడన్న సందేశం కూడా ఈ కథలో అంతర్లీనం.

గత సంచికలో ఓ ఇంటి ప్రహసనంలో ప్రస్తావించినట్లు పచ్చని కుటుంబంలో చిచ్చు రగిల్చిన కూతురికి వత్తాసుగా నిలిచి చక్రం తిప్పిన తాటకి లాంటి తల్లి చిట్కాలతో శూర్పణఖ ఒడిగట్టిన దుశ్చర్యల ఫలితంగా మిగిలిందేమిటి? – కేవలం ఆస్తి కోసం కొడుకును కన్నతండ్రి నుంచీ, మిగిలిన కుటుంబ సభ్యులను సోదరుడి నుంచీ జీవితాంతం దూరం చేయడం తప్ప!




చివరకు ఆస్తులు మిగిలినా అస్తికల మీద హక్కు కోల్పోవడం కొస మెరుపు! భవిష్యత్తులో ఎటువంటి పరిస్థితుల్లోనూ సరిదిద్దుకోలేని తప్పిదం! చేసుకున్నవారికి చేసుకున్నంత అన్న నానుడి ఊరికే ప్రాచుర్యంలోకి రాలేదు మరి!

ఈ సంచిక తయారీ పూర్తి కావస్తున్న చివరి క్షణాల్లో అమెరికా నుంచి చంద్ర పంపిన కార్టూన్లు ఇదే విషయానికి సంబంధించినవి కావడం కేవలం కాకతాళీయం!

**249**


ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



మా అందరి అభిమాన పత్రిక 'రచన' క్రమంతప్పకుండా మా అందరి హృదయాలను ఆనందపరుస్తోంది.

పత్రిక తేవడం – గగనకుసుమమైన ఈ రోజుల్లో సాహితీ విలువలు తగ్గకుండా, అభిమానులను నిరాశ పరచకుండా, రెగ్యులర్‌గా పత్రిక వెలువరించడం, ఎంత కష్టతరమైన కార్యమో, సాహితీ పిపాసిగా నేనర్థం చేసుకోగలను. ఇటువంటి కష్టతరమైన కార్యం – నిర్విఘ్నంగా – నిర్విరామంగా చేస్తూ, ఆంధ్ర పాఠక లోకానికి, అరుదైపోతున్న అజరామర పుస్తకాలను, పుస్తక ప్రియులకు వాహిని బుక్ ట్రస్ట్ ద్వారా వెలువరిస్తూ, జోడు గుర్రాల మీద సవారీ చేస్తున్న మీ నైపుణ్యతకు జోహార్లు.

'రచన' ఇంటింటి పత్రిక – జూన్ 2013 సంచిక అందింది. బాపుగారి ముఖచిత్రం అద్భుతం – అది ముఖచిత్రం మాత్రమే కాదు, ముఖ్యచిత్రం. ముఖపత్ర చిత్రం – మొదటి ఉత్తరం, సంచికకు మొదటి రచనగా ప్రచురించడం, మీ విజ్ఞతకు తార్కాణం.

అన్ని పత్రికలకూ వ్రాసినట్లు, ఫలానా కథ బాగుంది, ఫలానా సీరియల్ బాగుంది – అంటూ 'రచన'కు ఉత్తరాలు వ్రాయడం వీలుకాని పని. ఎందుకంటే, మిగతా పత్రికల్లో కొన్ని కథలు, సీరియల్స్ మాత్రమే బాగుంటాయి. మరి 'రచన'లోనో... అన్నీ... బాగుంటాయి.

ముఖ్యంగా – రైలుబండి, సుశీల, నేను సైతం – కథలు నాలో రచయితను తట్టి మేల్కొల్పాయి. కథాగమనం అంటే ఇలా ఉండాలి అని నిర్దుష్టంగా తెలిపాయి. రచయిత(త్రు)లు – ఆర్. శ్యాముల, డా॥ కె.వి. రమణారావు, 'విరించి'గార్లకు ప్రత్యేక నమస్కృతులు.

నిర్విరామంగా సాహితీవైద్యం చేస్తున్న వసుంధరగారికి నమో వాక్కాలు. వారి విశ్లేషణలు చదువుతుంటే – భువనేశ్వర్‌లో వారితో గడిపిన మధురక్షణాలు (1990 నుంచి 1993 – మళ్లా 2001 నుంచి 2003 వరకు) గుర్తుకొస్తున్నాయి. వివిధ ప్రక్రియల సృష్టికర్తలైన వారికి ప్రత్యేక నమస్సులు.

ఇకపోతే – చంద్రగారి కార్టూన్‌లు. చక్కని సేమియా పాయసంలో మధ్య మధ్య పంటిక్రింద పడి రుచి నధికం చేసే కిస్‌మిస్, జీడిపప్పుల్లా 'రచన' ప్రతికకే వన్నె తెస్తున్నాయి. వారి ఛమక్కులు, క్రోక్విల్ వాడి... ఏ మాత్రం తగ్గలేదు.

చిన్న సూచన : సంచికలో 26వ పేజీలోనూ, 45వ పేజీలోనూ, చందాదారులకు మనవి అంటూ – కనీస చందా 24 సంచికలకు మాత్రమే స్వీకరింపబడుతుందని, పొడిగింపు చందాదారులకు కూడా ఇది వర్తిస్తుందని తెలియచేసారు. పాఠకుల్లో పఠనాభివృద్ధిని పెంచడానికి, నిరంతరం మంచి సాహిత్యం చవిచూడడానికి ఇదో మంచి అవకాశం. కానీ మీరే అదే 45వ పేజీలో 'చందాదారులు కండి, కొంత సొమ్ము ఆదా చెయ్యండి' అని ప్రకటన ఇస్తూ 12 సంచికలకు రూ. 270/– మాత్రమే (2.30 ఆదా) ఆంటూ ఇచ్చారు. కనీస చందా 24 సంచికలయినపుడు ఈ సంవత్సరం, I mean 12 సంచికల ప్రకటన అసందర్భం కదా!

*(అవును – నిజంగా అసందర్భమే! గత సంచికలోనే సవరించుకోవడం జరిగింది. – సం॥)*

మరో సంగతి – 'కథానాయకుడి కథ'లో (48–51 పేజీలు) చాలా చోట్ల 'ర'వత్తు (్ర) ప్రింటులో మిస్సయింది. గమనించ

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల(అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జూలై, 2013 'రచన'లో ప్రచురింపబడిన –* **పడమట సంధ్యారాగం : సరిపల్లి మంజుల ; అద్దె తల్లి : దానం ఉమాదేవి** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు త్వరలో పంపడం జరుగుతుంది. – సంపాదకుడు*

గలరు. చనువు తీసుకుని, తప్పుగా వ్రాస్తే, అన్యధా భావించ వలదు.

*(అవున్నిజమే! ముద్రారాక్షసమే! రచయితను మన్నించమని కోరుతున్నాము. – సం॥)*

చక్కటి, అందమైన 'బాపు'గారి ముఖచిత్రం అందించినందుకు మరోమారు ధన్యావాదాలు అందుకోండి.

*– పోడూరి శ్రీనివాసరావు (హైదరాబాదు)*

జూన్ నెల 'రచన' మాసపత్రికలో తంగిరాల మీరా సుబ్రహ్మణ్యంగారి 'సజీవం' కథలో బిఏ మొదటి సంవత్సరంలో "మా ఇంగ్లీషు మాస్టారు బులుసు చిన్న వేంకటేశ్వర్లుగారు కాలేజీ మాగజైనుకి కథ రాసిమ్మని అడిగారు" అని చదివినపుడు మీరా బాయి నాన్నగారి స్టూడెంటు అని గుర్తువచ్చింది. నాన్నగారిని ఇంకా గుర్తుపెట్టుకోవడమే కాకుండా కథలాంటి నిజంలో ఆయన గురించి రాయడం నాకెంతో సంతోషం కలిగి ఈ ఉత్తరం రాయా లనిపించింది.

మీరా! నేను మా ఇంగ్లీషు మాస్టారి పెద్దమ్మాయి అన్నపూర్ణని. మిమ్మల్ని చూసినట్టే గుర్తు. నాకు చిన్నతనంలోనే హైస్కూల్ చదువు పూర్తికాగానే పెళ్ళి అయింది. మేము కాకినాడకి 40 మైళ్ళ దూరంలోని ఊళ్ళో ఉండేవాళ్ళం కనుక తరచుగా కాకినాడ వచ్చేదాన్ని. అలా మిమ్మల్ని చూశాననే అనుకుంటున్నాను. మీరు మా ఇంటికి వచ్చారు. హిస్టరీ లెక్చరర్ స్వరాజ్యలక్ష్మిగారు కూడా మీకు లెక్చరర్ అనుకుంటాను. మేము హైదరాబాద్‌లోనే ఉంటు న్నాము. స్వరాజ్యలక్ష్మిగారు ధరమ్ కరమ్ రోడ్‌లో మాజీ ముఖ్య మంత్రి రోశయ్యగారి ఇంటి ఎదుటి అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. నేను కలుస్తూంటాను. మేము అమీర్‌పేట్ శ్రీనగర్ కాలనీలో ఉంటున్నాము. మీరూ ఇక్కడే హైదరాబాద్‌లోనే ఉంటున్నారా? అప్పుడప్పుడు 'రచన'లో మీ కథలు చదువుతూనే ఉన్నా మీరా కాదా అని సంశయం ఉండేది. అదిప్పుడు తీరింది. నేను కూడా కథలు రాశాను 'రచన'లోనే – ఎ.అన్నపూర్ణ అనే పేరుతోనే. అయితే మీలా మొదటి నుంచీ కథలు రాయలేదు, మా పిల్లలు ముగ్గురూ పెద్దవాళ్ళయి అమెరికా వెళ్ళాక ఏమీ తోచేది కాదు. అయితే నాన్నగారి దగ్గిర చాలా బుక్స్ ఉండేవి కనుక అవి చదవడం అలవాటై ఇప్పటికీ పుస్తకం చదవడం తప్పని సరి అయిపోయింది. ఆ అలవాటు రచనకి ప్రోత్సాహమైంది. వసుంధరగారి ఆధ్వర్యంలో 'సాహితీవైద్యం' ద్వారా మెలకువలు నేర్చు కున్నాను. వారు నన్ను రచయిత్రిగా ఎంతో ప్రోత్సహించి నాకొక గుర్తింపు నిచ్చారు. అంటే నేను చాలా ఆలస్యంగా రాయడం మొదలు పెట్టాను. ఇప్పుడు కవితలు వ్యాసాలకు పరిమితమై పోయాను. ఆంధ్రప్రదేశ్ పత్రికలో కవితలు, పుస్తక సమీక్షలు వస్తున్నవి. ఈ విధంగా తిరిగి పాతరోజులు గురుతెచ్చుకోవడం ఆనందంగా ఉంది. దీనికి జవాబు 'రచన' ద్వారా రాస్తే సంతోషం. అందరూ చదువుతారు. మనలాంటి వారిని కలిపిన 'రచన'కు హృదయపూర్వక అభినందనలు చెపుదాం. మీరా! మీరింకా ఇప్పటికీ కథలు రాస్తూనే ఉన్నందుకు సంతోషం. కొన్ని నవలలు కూడా వచ్చినట్టు గుర్తు. 'సజీవం' కథ బాగుంది. శుభాకాంక్షలతో..

*– ఎ.అన్నపూర్ణ (హైదరాబాద్)*

'రచన' జూన్ 2013 సంచికకు అలంకారముగా అలవాలిన శ్రీ బాపు ముఖపత్ర చిత్రానికి, బాపుగారికి ఫ్రెండూరి మనకు నండూరి యైన నండూరి రామమోహనరావుగారి నేపథ్య కథనం సరిజోడై నిలిచినది. తన ప్రశంసని కథారూపంలో అందించడం ఆయన ప్రత్యేకత. ఆ స్థాయి స్పందన నందుకోవడం ఆ చిత్రం విశిష్టత! ఆ రెండినిటికీ పునర్ముద్రణా సత్కారం చేయడం అభి నందనీయం!

చెలికాని తొలి జాబు అందించే తులలేని మధురానుభూతికి అద్దం పట్టే ఆ చిత్రరాజం ఎన్నటికీ రమణీయమే! ఎల్లరికీ హృద యంగమమే!

*కథాంతంలో నండూరి వారి నామధేయం శ్రీ బాపు దస్తూరీలో కనిపించడం ఒక కొసమెరుపు! కొత్త సొబగు!*

*– పి. పార్థసారథి (హైదరాబాద్)* ✪

## గమనిక

గత సంచికలోని కథాపీఠం కథ(శాంతి మంత్రం)కు శ్రీమతి కె.రమణమ్మగారు తన సోదరి –



గోటేటి చంద్రమౌళి (08-06-1937 :: 13-12-1994)గారి స్మారకార్థం పురస్కారం అందజేశారు.

– సంపాదకుడు

## ప్రస్తుతానికి కాపీలు అలభ్యం!




ఈ అపురూప పుస్తకానికి ఊహించిన విధంగానే అనూహ్య స్పందన లభించింది. గత రెండేళ్ల కాలంలో కొన్ని వేల ప్రతులను 'మిథునం' అభిమానులు స్వంతం చేసుకుని అనేకానేకమంది మిత్రులకూ, బంధువులకూ పరిచయం చేశేరు. ఖర్చులు పోనూ ఒక్కో కాపీకి రెండు రూపాయలకు పైగానే మిగిలింది – అదే పది వేలు అనుకున్నాము.

అతి త్వరలో ఈ చిన్ని – పెద్ద పుస్తకం సరికొత్త హంగులతో – బహుశః ఇద్దరు సుప్రసిద్ధులు చదివిన శ్రవణానందభరిత ఆడియో సి.డి.తో కలిపి – వెలువరించడానికి సన్నాహాలు చేస్తున్నాము.

ఆ కారణంగా 'మిథునం' ప్రతుల అమ్మకాలకు రెండు మూడు నెలల విరామం అనివార్యమైంది!

**పూర్తి వివరాలు అతి త్వరలో....**

# డిగ్నిటీ హౌస్

> విశాల దృక్పథమున్న'కొందరి'వాడు ఏదో ఒకరోజున 'అందరి'వాడు కావడం సహజం.
> అప్పుడా 'అందరి'వాడూ ఆ 'కొందరి'కీ కాకుండా పోతాడనుకోవడం అవివేకం!
>
> – వసుంధర

నా పేరు భగవాన్.

ఈ కథకు సూత్రధారిని.

పదండి, ఆ ముందు ఎడమగా ఉన్న రోడ్డు నెంబర్ నలభై ఒకటిలోకి వెళ్దాం.

అదిగో కుడివేపుగా మూడంస్తుల మేడ ఉందే, అదే మన నేటి కథాస్థలం.

పరంధామయ్యగారి స్వగృహం అది.

అందులో వారి కుటుంబ వ్యవహారం మీద తీవ్రంగా చర్చ జరగబోతుంది నేడు.

నాకెలా తెల్సిందంటరా...?

గత నలభై ఏళ్ళుగా నేనేగా పరంధామయ్యగారి డ్రైవరును, సెక్రటరీని – మేన్ ఫ్రైడేని. వారి అంతరంగీకుల్లో ఒకడ్ని. ప్రతి మంచీ చెడూ నాతో చర్చిస్తారు పరంధామయ్యగారు. నన్నో కుటుంబ సభ్యుడిగా, ఆత్మీయుడుగా పరిగణిస్తారు.

వారు అహమ్మదాబాద్ వచ్చిన ఆరేళ్ళలో ఒక సెకండ్ హేండ్ ఫియట్ కారు కొన్నారు. అప్పట్నుంచి వారికి డ్రైవర్‌ని నేను. మెల్లమెల్లగా ఎదిగి వారి సెక్రటరీ అయ్యాను. ఎప్పుడో ముప్ఫై ఏళ్ళ క్రితం.

అప్పట్నుంచి నేటి దాకా, వారి జీవితంలోని ఎత్తుపల్లాలు, కుటుంబ సమస్యలు, సంతోషాలు, దుఃఖాలు, ఆఫీసు పాలిటిక్స్, వ్యాపారంలో వారి పురోభివృద్ధి – అన్నీ స్వయంగా చూచిన వాడిని.

ఎ.జి.కృష్ణమూర్తి

పరంధామయ్యగారంటే అహమ్మదాబాద్‌లో తెలీనివారుండరు. గౌరవించని వారుండరు.

న్యాయాన్యాయాలు తెల్సినాయన.

నలుగురికి సహాయం చేసే గుణం.

ఆయన దాతృత్వం వల్ల ఎన్ని కుటుంబాలు నేడు చల్లగా ఉన్నాయో!

ముక్కోపి. అయితే క్షణాల్లో మాయమవుతుంది ఆ కోపం.

అయ్యో... మర్చేపొయ్యాను.

మీటింగ్ మొదలయినట్లుగా ఉంది.

పదండి విషయమేమిటో మనమూ తెల్సుకుందాం.

✪ ✪ ✪

దాదాపు రెండు వేల చదరపు గజాల్లో ఆర్భాటం లేకుండా, అందంగా నిర్మించబడ్డ ఇల్లు అది. బంగాళా అంటే బెటరేమో.

మూడంస్తుల భవనం.

చుట్టూతా అందంగా పెంచబడిన గార్డెన్.

భవనం బయట సెక్యూరిటీ పోస్టు... గార్డు.

భవనం లోపలకడుగిడగానే, పార్క్ చేసిన మూడు కార్లు. చిన్నా, పెద్దా అన్నీ తెల్ల రంగువే.

మెయిన్ డోర్ నేరుగా ఓ పెద్ద హాల్‌లోకి తెరుచుకుంటుంది.

పరంధామయ్యగారు తను రోజూ కూర్చొనే కుర్చీలో కూర్చో న్నున్నారు నేడు కూడా.

ఎదురుగా, పక్కగా ఉన్న సోఫాల్లో ఇతర కుటుంబ సభ్యులు కూర్చున్నారు.

నేటి ప్రమాణాల ప్రకారం పెద్ద కుటుంబమే. ముగ్గురు కొడుకులు, ఒక కూతురు.

పరంధామయ్యగారు ఇటీవలే తన డెబ్భైయవ జన్మదినోత్సవం జరుపుకున్నారు.



నలుగురు పిల్లలూ సెటిల్ అయ్యారు. అందరూ రకరకాల వృత్తి, వ్యాపారాల్లో ఉన్నారు. అందరికీ ఇద్దరిద్దరు పిల్లలు. ఒక అబ్బాయి, అమ్మాయి.

పరంధామయ్యగారి భార్య శాంత పెద్ద కొడుకు పక్కనే కూచో నుంది.

కుటుంబాన్ని ప్రత్యేకంగా రప్పించారు పరంధామయ్యగారు నేటి సమావేశానికి.

అందరూ కూర్చున్నారని గమనించి, భగవాన్ అని మెల్లగా పిలిచారు.

బయట ఆ పిలుపు కోసమే ఎదురుచూస్తున్న భగవాన్ లోపలి కొచ్చాడు. తన చేతులో ఉన్న తాళం చెవుల గుత్తిని భగవాన్‌కిచ్చి, నా ఆఫీసుకెళ్ళి నా కంప్యూటర్ టేబుల్ డ్రాయర్ ఓపెన్ చేసి, అందులో పైనే ఉన్న కవర్‌ని తెమ్మన్నారు పరంధామయ్యగారు.

భగవాన్ లిప్త కాలం చుట్టూతా కలయ చూచాడు. అందరి ముఖాల్లో కొట్టొచ్చినట్లు కనబడుతున్న ఆత్రుతని గమనించాడు.

పరంధామయ్యగారి చేతులోంచి తాళం చెవుల గుత్తిని తీసు కొని, ఫస్ట్‌ఫ్లోర్‌లో ఉన్న ఆయన ఆఫీసు కెళ్ళి, క్షణాల్లో తిరిగి వచ్చాడు తెల్లని ఒక కవర్‌తో సహా.

ఆ కవరందుకొని, అందులోని పేపర్లని బయటికి తీశారు పరంధామయ్యగారు. ఆ పేపర్లని అలాగే పట్టుకొని కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయారు.

దాదాపు ఒక వారం రోజులుగా ఈ క్షణం కోసమని రెడీ అవుతున్నారు పరంధామయ్యగారు, ఎమోషనల్ కాకుండా నిబ్బ రంగా ఉండాలని. తను కంట తడిబెడితే, తన కుటుంబమంతా నీరుగారి పోతుంది. తన ధైర్యమే, వారి ధైర్యం.

గత వారంగా ఏం చెప్పదల్చుకున్నది రిహార్స్ చేసుకుంటూ వచ్చారు, అద్దంలో ముఖకవళికలను సైతం గమనిస్తూ.

ముందుగా భార్య ముఖంలోకి చూచారు. అధైర్యస్తురాలు. తనతో ప్రపంచమంతా తిరిగింది. కటిక బీదరికం నుంచి నేడు సమాజంలో గుర్తుంపు వున్న ప్రముఖ వ్యక్తిగా గౌరవ మర్యాద లందుకునే స్థితికి ఎదిగినా, అధైర్యం వీడలేదు. ఎవరికి ఏం చెప్పాలన్నా మొహమాటం. ఏమనుకుంటారోననే భయం. అందరిచేత మంచనిపించుకోవాలనే తపన ఆమె జీవితంలో ఒక ముఖ్య భాగమయింది. ఇదే నచ్చదు పరంధామయ్యగారికి. తన భార్యలో ఎన్నో సుగుణాలున్నప్పటికీ, అందరి మెప్పు పొందా లనే తీవ్రమైన కోరిక తరచూ భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలకు దారి తీస్తుంది.

నిజాన్ని నిర్భయంగా ఎదుర్కొనటం, చెప్పటం పరంధామయ్య గారి నైజం.

దీనికి పూర్తి వ్యతిరేకం ఆయన భార్య శాంత.

శాంత ముఖంలో ఆత్రుత, కంగారు గమనించారు పరంధా మయ్యగారు.

ఆమె పక్కనే ఉన్న పెద్దకొడుకు రామేశ్వర్‌ని చూచారు. మిడ్ ఫార్టీస్‌లో ఉంటాడు. అతని భార్య అనిత. గుజరాతీ. వారి కిద్దరు పిల్లలు – పెద్దవాడు అబ్బాయి, పదిహేనేళ్ళుంటయి. రెండోది అమ్మాయి, పదేళ్ళుంటయి.

రామేశ్వర్‌కి ఎడ్వర్‌టైజింగ్ ఏజెన్సీ ఉంది ముంబయిలో. బాగానే ఉంది వ్యాపారం. తండ్రి అంటే అమితమైన ప్రేమ. అయితే తల్లి ముఖ్య గుణాన్ని పుట్టుకతోనే పుణికి తెచ్చుకున్నట్లు న్నాడు – ఎవరికీ 'నో' చెప్పలేడు. ఫలితంగా ఇరకాటంలో పడ్తుంటాడు తరచుగా.

రెండో కొడుకు వైపు చూచారు పరంధామయ్యగారు.

సుధీర్. భార్య మహారాష్ట్రీయన్ – అర్చన. వీరికీ ఇద్దరు పిల్లలు – పెద్దది అమ్మాయి, రెండో సంతానం అబ్బాయి. భార్యభర్తలు ఇద్దరూ ఫేషన్ డిజైనర్లు. బరోడాలో రెండు ఫేమస్ బుటిక్స్ నడుపు తున్నారు. తండ్రిలాగే ముక్కోపి. గంభీరంగా ఉంటాడు. మనసులో మాట వెలుపలికి రాదు. సుధీర్‌ని అర్థం చేసుకోవటం చాలా కష్టం అనుకుంటూ, మూడో కొడుకు వైపు దృష్టి మరల్చారు.

అమిత్ – తెలుగు అమ్మాయినే పెళ్ళిచేసుకున్నాడు ప్రేమించి. కనీసం వీడొక్కడైనా స్వజాతిలో చేసుకున్నందుకు తృప్తిగా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# నేటైడి హాస్యం

వసుంధర




**ఫో**న్లో– "నీతో చెప్పాలని" అన్నమాట విని సుధారాణి తెల్ల బోయింది. కారణం ఆ మాట అన్నది రంజని.

శృంగార సమస్యని పెర్సనల్‌గా చర్చించేందుకు – సుధారాణి పెట్టిన కోడ్ వర్డ్ – 'నీతో చెప్పాలని'. అదామె తను కాలేజిలో చదివే రోజుల్లో క్లాస్‌మేట్సుకోసం రూపొందించింది.

"సినిమా, టివి, ఇంటర్నెట్ – ఇవి శృంగారపరంగా రెచ్చగొట్ట డం పాశ్చాత్య సంస్కృతి. అక్కడి పౌరుల మానసిక పరిణతి గొప్పది కాబట్టి – అందువల్ల చెప్పుకోతగ్గ దుష్పరిణామాలు లేవు. కానీ మనమిప్పుడు – అలాంటి పరిణతి సాధించకుండా – ఆ సంస్కృతిని అనుసరిస్తున్నాం. అందువల్ల తప్పులు, తప్ప టడుగులు, అసభ్యత, అనాగరికత – ప్రబలిపోతున్నాయి సమాజంలో. అందువల్ల ప్రమాదానికి గురవుతున్నది ముఖ్యంగా మహిళలు. కాబట్టి మహిళలమైన మనం – శృంగారాన్ని చిన్నప్పట్నించీ శాస్త్రీయదృక్పథంతో అధ్యయనం చెయ్యాలి" అన్న ఓ లేడీ లెక్చరర్ మాటలు సుధారాణికి పదహారేళ్ల వయసులోనే బాగా వంటబట్టాయి. పుస్తకాలు చదివీ, ఇంటర్నెట్లో శోధించీ అనుకున్నది సాధించిందామె.

""శృంగారం మనిషికి సహజంగా అబ్బే కళ. దాన్ని శాస్త్రం చేస్తే – ప్రయోగాలూ అవసరపడతాయి. చెడిపోయే అవకాశ ముంది" అని హెచ్చరించేది రంజని. ఆమె ఇంటర్‌నుంచీ సుధా రాణి క్లాస్‌మేటు.

"శృంగారంపై వయసు, మనసు, వాతావరణం, లింగభేదం – ఇవన్నీ విభిన్న ప్రభావాలు చూపుతాయి. అది తెలిసే అబ్బాయిల్ని ఉంచాల్సిన దూరంలో ఉంచుతున్నాను, ఉంచేలా తోటి అమ్మాయిలకి సలహాలిస్తున్నాను" అనేది సుధారాణి. క్లాస్‌మేట్స్‌లో ఎవరికెలాంటి సమస్యొచ్చినా – ఆమెని కలిసి 'నీతో చెప్పాలని' అనేవారు. ఆమె సలహాల్ని రంజని దగ్గిర మెచ్చుకునేవారు. రంజని గర్వంగా, "నాకైతే దాని సలహాయే అక్కర్లేదు" అనేది.

"ఏదో రోజున నువ్వు నా సలహా కోసం వస్తావ్" అన్న సుధా రాణి సవాలుకి, "నో వే" అనే రంజని నిర్లక్ష్యం బదులు.

అలానే వాళ్లు డిగ్రీ కూడా పూర్తి చేశారు. సుధారాణికి మూడేళ్ల క్రితమూ, రంజనికి రెండేళ్ల క్రితమూ పెళ్లిళ్లయ్యాయి. ఇద్దరూ ఒకే ఊళ్లో లేకపోయినా, ఒకరితో ఒకరు టచ్‌లో ఉన్నారు.

ఈ రోజు రంజనినుంచి ఫోను – "నీతో చెప్పాలని" అని.

"అసలేం జరిగిందే" అంది సుధారాణి ఆశ్చర్యంగా.

"వివరంగా చెబుతాను. ముందు మా ఇంటితో మొదలెడతాను..." అంది రంజని.

## ఆ యింట్లో



**తె**ల్లవారిందనుకుందుకు లేదు. ఇంకా కోడి కుయ్యలేదు.

తెల్లవారుతుందనుకుందుకూ లేదు. భర్త గాఢ పరిష్వంగంలో మైమరచిన ఓ చిగురుబోడి కలల్లో తేలిపోతూ 'ఉదయము కానీకుము మళ్లీ' అని పాడుకుంటోంది.

తెల్లవారలేదనుకుందుకూ లేదు. ఒక ముదురుబోడి తలుపు తట్టి మరీ కూసింది.

చిగురుబోడి పేరు రంజని. భర్త రామేష్‌కి రంజూ. ఇద్దరికీ పెళ్లయి రెండేళ్లయింది. ఇంకా పిల్లలు పుట్టలేదు.

ముదురుబోడి పేరు మహేశ్వరి. భర్త పరమశివంకి పెర్సనల్‌గా 'ఏమోయ్'. ఫోన్లో ఐతే 'హలో, నేను'. రెండేళ్లుగా వాళ్ల పలకరింపులు ఫోన్లకే పరిమితం. ఉద్యోగరీత్యా పరమశివం సౌదీ అరేబియా వెళ్లాడు మరి. అక్కడికి భార్యని తీసుకెడితే – చాలా ఇబ్బందులున్నాయని తనే ఆర్నెల్లకోసారొచ్చి– ఆర్రోజులుండి వెడుతున్నాడు.

ఆ యింట్లో మహేశ్వరి అత్త. రంజని కోడలు.

## పెళ్ళయిన కొత్తలో



**పె**ళ్లయిన కొత్తలో – కాపురం ఎలాగుందని తల్లి ఫోన్లో అడిగినప్పుడు – రంజని ఏమందంటే :

"మా అత్తయ్య చాలా మంచిది. పొద్దున్నే కోడి కుయ్యకుండా లేస్తుంది. తను కూసి అందర్నీ లేపుతుంది. ఐనా అత్తయ్య చాలా మంచిది. పెందరాళే స్నానం చేస్తుంది. అందరిచేతా చేయిస్తుంది. ఐనా అత్తయ్య చాలా మంచిది. ఇంటిపనీ వంటపనీ తను చేస్తుంది. అందరిచేతా చేయిస్తుంది. ఐనా అత్తయ్య చాలా మంచిది. పగటిపూట తను పడుకోదు. ఎవర్నీ పడుకోనివ్వదు. ఐనా అత్తయ్య చాలా మంచిది. టివిలో సీరియల్స్ తను చూసి ఎంజాయ్ చేస్తుంది. అందర్నీ అవే చూసి ఎంజాయ్ చెయ్యమంటుంది. ఐనా అత్తయ్య చాలా మంచిది. సంతకీ, షాపుకీ, సినిమాకీ – తను వెడితే తనతోపాటు అంతా రావాలంటుంది. మేమెడితే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## చందాదారులకు మనవి!

ఇప్పటి నుంచీ కనీస చందా 24 సంచిలకు మాత్రమే స్వీకరించబడును.

పొడిగింపు చందాదారులకు కూడా ఇది వర్తిస్తుంది.

ఈ మార్పు మా-మీ సౌలభ్యం కోసం మాత్రమే నని గమనించగలరు!

– సంపాదకుడు

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

**24 సంచికలకు :: ` 510 మాత్రమే!**
**(` 90 ఆదా!)**
**36 సంచికలకు :: ` 765 మాత్రమే!**
**(` 135 ఆదా!)**
**48 సంచికలకు :: ` 1020 మాత్రమే!**
**(` 180 ఆదా!)**
**60 సంచికలకు :: ` 1275 మాత్రమే!**
**(` 225 ఆదా!)**
**100 సంచికలకు :: ` 2100 మాత్రమే!**
**(` 400 ఆదా!)**
**జీవిత చందా : ` 6000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400
**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :....................................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ` ....................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**249**

**1-9-286/2/P,**
**రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**
**ఫోన్ : 040 - 27071500**

Your e-mail ID : ...................................................................

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# చంద్ర

## డస్ట్‌బిన్ కార్టూన్లు

(2012-13)




1/4 డెమీ :: పేజీలు : 126 :: వెల : రు.150/- + రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'